News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :61 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# త్వరలో ఉద్యమకాలంనాటి కేసీఆర్‌ను చూస్తారు

- టచ్‌లో 20 మంది
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తెస్తానంటే ఇప్పుడే వద్దన్నా
- ఎన్నికల తర్వాత రాజకీయాల్లో మార్పులు
- బీజేపీ, కాంగ్రెస్ కొట్లాటతో రాజకీయ అనిశ్చితి
- ఢిల్లీ మద్యం కుంభకోణం ఉత్తదే.. కక్ష సాధింపు
- బీఎల్ సంతోష్‌ను అరెస్టు చేయాలని ప్రయత్నించాం
- దానికి మోదీ కక్షకట్టి కవితను అరెస్టు చేయించారు
- పటిష్ఠ బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కూల్చాలని చూశారు
- 65 సీట్లతో ఉన్న కాంగ్రెస్ సర్కారును కూల్చరా?
- బీజేపీలోకి రేవంత్ వెళ్లకపోవచ్చు.. ఒకవేళ వెళ్లినా
- ఆయన వెంట ఎమ్మెల్యేలు వెళ్లకపోవచ్చు: కేసీఆర్
- అభ్యర్థులకు బీఫారాలు.. రూ.95 లక్షల చెక్కులు



సీకే న్యూస్ హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో ఎటువంటి మార్పులైనా చోటుచేసుకోవచ్చని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కొట్లాటతో రాజకీయ అనిశ్చితి నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని అన్నారు. దీనిని తట్టుకొని రాష్ట్రం అస్థిరతకు లోనుకాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ బలంగా ఉండాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన కొందరు.. ఆ పార్టీ తీరు నచ్చక తిరిగి వస్తామని అడుగుతున్నారని, వారిని తిరిగి తీసుకునే ఆలోచన లేదని స్పష్టం చేశారు. "అధికారం ఉందని కాంగ్రెసలోకి వెళ్తే అక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు నాతో వాపోయారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్... అని ఓ సీనియర్ కీలక నేత నన్ను సంప్రదించారు. ఇప్పుడే వద్దని వారించాను" అని వెల్లడించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నేతలతో గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడంతోపాటు ఒక్కో అభ్యర్థికి రూ.95 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎసదే. త్వరలో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను రాష్ట్ర ప్రజలు చూస్తారు" అని అన్నారు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయని, మరో మూడు స్థానాల్లోనూ విజయావకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

### మోదీ దుర్మార్గుడు

"ఢిల్లీ లిక్కర్ స్కామ్ అంతా ఉత్తదే. అందులో ఏమీ లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చీల్చడానికి ప్రయత్నించిన బీఎల్ సంతోషను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడంతో మోదీ మనపై కక్ష కట్టారు. అందుకే అక్రమంగా లిక్కర్ కేసులో ఇరికించి కవితను అరెస్ట్ చేయించారు. ఇది కక్షసాధింపు చర్యే" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కవిత అరెస్టుపై ఆయన స్పందించడం లేదంటూ రాజకీయ వర్గాల్లో దుమారం రేగుతున్న నేపథ్యంలో

వివరాలు 2లో..



# పదేళ్లలో దేశానికి ఏం చేశారు

బీజేపీకి ఎందుకు ఓటేయాలి

400 సీట్లు గెలుస్తామనుకోవడం భ్రమే..

దక్షిణాదిలోని 130 స్థానాల్లో ఆ పార్టీకి 15 దాటవు

కేసీఆర్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు గెలుస్తామని చెప్పారు..

కేరళలో మీడియాతో సీఎం రేవంత్

సీకే న్యూస్ హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రాల్లోని 130 లోక్‌సభ స్థానాల్లో బీజేపీకి అతికష్టమ్మీద 12–15 స్థానాలు మాత్రమే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మిగతా స్థానాలన్నీ ఇండియా కూటమి పార్టీలే కైవసం చేసుకోబోతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో దేశానికి ఏం ఒరగబెట్టిందని ప్రజలు ఆ పార్టీకి ఓటు వేస్తారని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు గతంలో

వివరాలు 2లో..

## పిఠాపురంలో పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు




- ఈసారి ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పవన్ కల్యాణ్ పోటీ
- ఈ నెల 23న నామినేషన్ వేయనున్న జనసేనాని
- పవన్ కల్యాణ్ స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తారన్న జనసేన పార్టీ
- అదే రోజు సాయంత్రం ఉప్పాడలో భారీ బహిరంగ సభ

వివరాలు 2లో..


## ఏపీలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్: సీఈవో

- దేశంలో నాలుగో విడత ఎన్నికలకు నేడు నోటిఫికేషన్ విడుదల
- మీడియా సమావేశం నిర్వహించిన సీఈవో
- ఏపీలో మే 13న పోలింగ్
- ఆరు నియోజకవర్గాల మినహా, అన్ని చోట్లా సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్
- మరో 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్

వివరాలు 2లో..



## నేడు చంద్రబాబు నామినేషన్



సీకే న్యూస్ హైదరాబాద్ :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తరపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మధ్యాహ్నం 1.27 గంటలకు కుప్పంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారం సాయంత్రమే ఆమె కుప్పం చేరుకున్నారు.

వివరాలు 2లో..

## కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం

- తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శ
- కేసీఆర్ వద్ద ఆత్మగౌరవం తాకట్టు పెట్టుకున్న వాళ్లు మాపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహం
- భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసలు బీఆర్ఎస్, బీజేపీ లేవని వ్యాఖ్య




వివరాలు 2లో..

# విపక్షాలు జేబులో.. లేదా జైల్లో ఉండాలి

ప్రధాని మోదీ తీరు ఇదే.. ఆయనదంతా విద్వేషం..

మేం గెలవనున్న మొదటి స్థానం సికింద్రాబాద్

పద్మారావుకు భయపడి కిషన్‌రెడ్డి సీటు మారే యత్నం: కేటీఆర్



సీకే న్యూస్ హైదరాబాద్ : "దేశంలో విపక్షాలు ఉంటే నా జేబులో ఉండాలి లేదంటే జైలులో ఉండాలి అన్నట్లు ప్రధాని మోదీ తీరు ఉంది. గతంలో పండుగలకు నేతలు ఒకరి దగ్గరకు ఒకరు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుకొనేవారు. మోదీ వచ్చాక విద్వేషాలు రెచ్చగొట్టి ఆ పరిస్థితి లేకుండా చేశారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీని అణగదొక్కాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి..

వివరాలు 2లో..

# రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి



- బీజేపీ 150 కంటే తక్కువ సీట్లలో గెలుస్తుందన్న రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి కౌంటర్
- ఈవీఎంలపై కాంగ్రెస్ ఆరోపణలు చేయడం మీద స్పందించిన అమిత్ షా
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారని గుర్తు చేసిన కేంద్రమంత్రి

వివరాలు 2లో..

# ఉరకలేసిన జనగోదావరి


- 17వ రోజు ముఖ్యమంత్రి వైయస్.జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర
- ఒకవైపు వేదంలా ఘోషించే గోదావరి... మరోవైపు జగన్ నామంతోహోరెత్తిన జనగోదావరి
- మోరంపూడి జంక్షన్ చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్ బస్సుయాత్ర

వివరాలు 2లో..



# భారత్ ఐటీసీఎం క్షిపణి పరీక్ష విజయవంతం

- దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్రూయిజ్ మిస్సైల్ కు రూపకల్పన
- నేడు చాందీపూర్ టెస్టింగ్ రేంజ్ నుంచి దూసుకెళ్లిన ఐటీసీఎం
- సంతృప్తికరంగా క్షిపణి ప్రయోగం
- డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



వివరాలు 2లో..

# ఏపీలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్: సీఈవో

దేశంలో నాలుగో విడత ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. ఇవాళ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు.

ఆరు అసెంబ్లీ స్థానాల్లో తప్ప మిగతా అన్ని చోట్ల ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు... పాలకొండ, కురుపాం, సాలూరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ముఖేశ్ కుమార్ మీనా వివరించారు.

రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు ఎన్నికల పర్యవేక్షకుల నియామకం జరిగిందని వెల్లడించారు. ఈ నెల 22 వరకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. 85 ఏళ్లకు పైబడినవారికి, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ కు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

67 వేల మంది సర్వీస్ ఓటర్లకు మాత్రమే బై పోస్ట్ ఓటింగ్ అవకాశం ఉంటుందని అన్నారు. సర్వీస్ ఓటర్లకు మే 5 నుంచి 10వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం ఉంటుందని వివరించారు. మే 10 నాటికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తవుతుందని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు.

ఏపీలో పోలింగ్ విధుల కోసం 3.3 లక్షల మంది సిబ్బందిని నియమిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి 300 కంపెనీల భద్రతా బలగాలు వస్తాయని, భద్రతా బలగాలతో కలుపుకుని మొత్తం 5.26 లక్షల మంది పోలింగ్ విధుల్లో ఉంటారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో రెండు కెమెరాల పర్యవేక్షణ విధానం అమలు చేస్తామని మీనా చెప్పారు.

# పదేళ్లలో దేశానికి ఏం చేశారు

- మొదటి పేజి తరువాయి

ఎన్నడూ లేనంతగా పెరిగాయని, నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, రైతుల సమస్యలు పెరిగిపోయాయని తెలిపారు. ముఖ్యంగా గత పదేళ్లలో ప్రధాని మోదీ.. దేశాన్ని రూ.130 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని ఆరోపించారు. దేశానికి సంబంధించి ఇవి అత్యంత కీలకమైన అంశాలని, ప్రజలు వీటిని పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు. కేరళలో స్టార్ క్యాంపెయినర్‌గా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న రేవంత్‌రెడ్డి గురువారం అక్కడ మీడియాతో మాట్లాడారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే 400 సీట్లు గెలుస్తామంటూ బీజేపీ ప్రచారం చేసుకుంటోందని, ప్రజలు వారిని తిరస్కరించడం ఖాయమని అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీర్ సైతం ఇలాంటి ప్రచారమే చేశారని, మూడోసారి 100కు పైగా స్థానాలను గెలుస్తామని చెప్పుకొన్నారని, కానీ.. అతి కష్టమ్మీద 39 స్థానాల్లోనే గెలవగలిగారని గుర్తుచేశారు. ప్రధాని మోదీని గతంలో పొగిడారన్న ప్రశ్నకు రేవంత్ స్పందిస్తూ.. ఒక ముఖ్యమంత్రిగా దేశ ప్రధానితో మాట్లాడానే తప్ప.. పొగడలేదని అన్నారు. ప్రధానికి సంబంధించి తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. కేరళలోని మొత్తం 20 ఎంపీ స్థానాలను ఇండియా కూటమి గెలుచుకోబోతోందని, బీజేపీకి ఎక్కడా డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు.

### పాఠశాలను ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు

మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో మదర్ థెరీసా హైస్కూల్‌పై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16న శ్రీరామనవమి సందర్భంగా కొందరు స్థానికులు పాఠశాల కిటికీలు, తలుపులను ధ్వంసం చేసి, పాఠశాల ఆవరణలోని మదర్ థెరీసా విగ్రహంపై రాళ్లు రువ్వారు. దీనిపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పాఠశాలను కేరళలోని ఎర్నాకులం చర్చి నిర్వహిస్తోంది. పాఠశాలపై దాడి అంశాన్ని కేరళ శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు వీడీ సతీషన్ రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ విషయంలో పాఠశాల యాజమాన్యంపైనా కేసు నమోదైంది. పాఠశాలకు కాషాయ వస్త్రాలు ధరించి వచ్చినందుకు యాజమాన్యం అభ్యంతరం తెలపడంపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తమ తల్లిదండ్రులను తీసుకురావాలని చదువులో వెనకబడ్డ విద్యార్థులను తాము కోరగా.. వారు మరుసటి రోజు హనుమాన్ దీక్ష తీసుకుని, కాషాయ వస్త్రాలు ధరించి వచ్చారని ప్రిన్సిపాల్ చెప్పారు. కాషాయ వస్త్రాలు ధరించారంటూ తామెవరినీ అడ్డుకోలేదని, క్రైస్తవ పాఠశాల కావడంతో కొన్ని హిందూ సంస్థలు ఉద్దేశపూర్వకంగా దాడి చేశాయుని తెలిపారు. కాగా, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తున్న అంశమని ఈ పాఠశాలను నిర్వహిస్తున్న ఎర్నాకుళం చర్చి గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది.

# త్వరలో ఉద్యమకాలంనాటి కేసీఆర్‌ను చూస్తారు

- మొదటి పేజి తరువాయి

ఎట్టకేలకు కేసీఆర్ స్పందించారు. మోదీ దుర్మార్గుడని, విపక్ష నేతలపై కక్ష గట్టి అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. "ఎంఐఎంతో కలుపుకొని 111 సీట్లతో పటిష్ఠంగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు బీజేపీ చేసింది. అలాంటిది 65 మందితో అత్తెసరు మెజార్టీతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చకుండా వదులుతుందా? కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ముందుకెళుతున్న మోదీ కాంగ్రెస్ ప్రభుత్వాలను ఖతం చేస్తున్నారు. ఏవో కుయుక్తులు పన్ని ఇక్కడి సర్కారును కూలదోయకుండా ఉంటారా? అన్న అనుమానం సర్వత్రా వ్యాపిస్తోంది. బీజేపీతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముప్పు ఉంటుంది" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లకపోవచ్చునని, ఒకవేళ వెళ్లినా.. ఆయన వెంట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. అయినా.. బీజేపీ వదిలిపెట్టదని, ఎమ్మెల్యేలను చీల్చి.. ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

### 22 నుంచి బస్సు యాత్ర

రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రజలను కలుసుకునేలా బస్సు యాత్ర చేస్తానని కేసీఆర్ చెప్పారు. ప్రచారంతోపాటు పంట నష్టపోయి అవస్థ పడుతున్న రైతన్నలను ఓదార్చేందుకు ఈనెల 22 నుంచి బస్సు యాత్ర చేపడతానని వెల్లడించారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్ షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్ షోలు ఉంటాయని, ఉదయం పంట పొలాలను పరిశీలించి.. రైతుల సమస్యలు తెలుసుకుని, సాయంత్రం రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లు చేపడతామని వివరించారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నామని చెప్పారు. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోతే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే కూలిపోయిందని అబద్ధాలు, కట్టుకథలతో ప్రజలను ఇన్నాళ్లు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కాఫర్ డ్యామ్ కట్టాలని నిర్ణయించటం బీఆర్ఎస్ సాధించిన విజయమన్నారు. కొందరు నేతలు పార్టీని వీడినంత మాత్రాన బీఆర్ఎసకు నష్టం ఏమీ లేదని, భవిష్యత్‌లో బుల్లెట్లలాంటి యువ నాయకులను తీర్చిదిద్ది.. ఎమ్మెల్యేలుగా తీసుకొస్తామని అన్నారు. మళ్లీ వస్తామంటూ కడియం, దానం కాళ్లు పట్టుకున్నా తీసుకోబోమన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి బీఆర్ఎసకు ప్రజల్లో ఆదరణ పెరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. రైతు సమస్యలపై బీఆర్ఎస్ చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని, ఒక్కో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయా లని సూచించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నాలుగు నెలలకే విసిగి వేసారిపోయారని అన్నారు.

### బీఆర్ఎస్ లీగల్ సెల్ ఖాతాకు 10 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తోందని, ఇటువంటి సంఘటనలను తిప్పి కొడదామని కేసీఆర్ అన్నారు. కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెసపై పోరాడేందుకు లీగల్ సెల్‌ను పటిష్ఠం చేశామని, ఎంత ఖర్చుకైనా వెనకాడకుండా కార్యకర్తలకు కాపాడుకుంటామని, ఇందుకు గాను బీఆర్ఎస్ లీగల్ సెల్ అకౌంట్‌కు రూ.10 కోట్లు కేటాయించామని వెల్లడించారు. సమావేశంలో 17 మంది ఎంపీ అభ్యర్థులతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

### నదీజలాల మళ్లింపునకు బీజేపీ కుట్ర

తెలంగాణకు దక్కాల్సిన గోదావరి నది జలాలను ఇతర రాష్ట్రాలకు మళ్లించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్ట్ కట్టి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు నీళ్లు మళ్లించే ప్రయత్నం చేస్తోందని కేసీఆర్ ఆరోపించారు. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీళ్లు పోగా మిగిలిన నీరంతా దిగువ రాష్ట్రమైన తెలంగాణకు దక్కాలని బచావత్ ట్రైబ్యునల్ తీర్పులో స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ఇది అసమర్థత కాదా? అని నిలదీశారు. బీజేపీని నిలదీయటానికి వంద కారణాలున్నాయని, తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వాటన్నింటినీ ప్రజలకు వివరించేందుకు సోషల్ మీడియాను వినియోగించుకొని, ఆ పార్టీకి ఎందుకు ఓటు వేయాలన్న ప్రశ్నను లేవనెత్తాలన్నారు.

# తెలంగాణకు కేంద్రం పదేళ్లలో రూ.10 లక్షల కోట్లు కేటాయించింది

బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని కేంద్రమంత్రి, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను ఎవరినీ బెదిరించలేదని... ఎవరిపైనా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదన్నారు.

తనపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి కోసం పని చేశానని భావిస్తేనే ఓటేయాలన్నారు. తనను మళ్లీ గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు కేసీఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మునుగోడులో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. కేసీఆర్ వద్ద ఆత్మగౌరవం తాకట్టు పెట్టుకున్న వాళ్లు మాపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసలు బీఆర్ఎస్, బీజేపీ లేవన్నారు.

# రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి

:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్‌లోని అమేథి నుంచి పోటీ చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సూచించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమయంలో 'ఇండియాటుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... అమేథి నుంచి ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. కానీ ఈ విషయం ప్రజలకు, మీడియాకు అర్థమైందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 150 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. 'మొదట లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నాను' అని అమిత్ షా సమాధానం ఇచ్చారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో అమేథిలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ 55వేల పైచిలుకు మెజార్టీతో ఓడిపోయారు. ఇప్పటికే స్మృతి ఇరానీ నామినేషన్ దాఖలు చేశారు. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమేథి నుంచి పోటీ చేయాలని బీజేపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు.

### తెలంగాణ, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారు కదా

ఈవీంఎంలు సరిగ్గా ఉంటే బీజేపీ 180 సీట్ల మార్కును దాటదని ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలపై కూడా అమిత్ షా స్పందించారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు ఈవీఎంలను దుర్వినియోగం చేశారని చెప్పడం గెలిచినప్పుడు వాటిని సరిగ్గా పని చేస్తున్నాయని చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని చురక అంటించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈవీఎంల ద్వారానే గెలిచింది కదా? అని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అమిత్ షా మండిపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మహిళలు, గ్రామస్థులు సురక్షితంగా లేరన్నారు. అందుకు సందేశ్‌ఖాలీ నిదర్శనమన్నారు. మోదీ మూడోసారి గెలిచాక రెండేళ్లలో తాము నక్సలిజాన్ని రూపుమాపుతామన్నారు.

# ఉరకలేసిన జనగోదావరి

మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. 17వ రోజు మేమంతా సిద్ధం బస్సుయాత్ర తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదగా కొనసాగుతోంది. సీఎం జగన్‌కు ప్రజల్లో అమితాదరణ లభిస్తోంది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు వెన్నంటి వస్తున్నారు. రోజుల తరబడి, జిల్లాలు దాటి, ఎండా, వాన లెక్క చేయకుండా, వ్యయప్రయాసలను పట్టించుకోకుండా వేలాది కిలోమీటర్ల మేర సీఎం జగన్ వెంట ప్రయాణం చేస్తున్నారు. నిప్పులు చెరుగుతున్న మండుటెండలను లెక్క చేయకుండా వేలాది మంది వేచి చూసి మరీ సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్నారు. రావులపాలెం సెంటర్‌లోనయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జనం ఉప్పెనలా తరలివచ్చి అఖండ స్వాగతం పలికారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది.

మోరంపూడి రోడ్డులో గుమ్మడికాయలతో దిష్టితీసి.. హారతుల పట్టి అక్కచెల్లెమ్మల ఆత్మీయ స్వాగతం.

రాజమండ్రి నగరంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్ రోడ్ షో.

జనంతో కిక్కిరిసిన రాజమండ్రి రహదారులు. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మెలు, అన్నదమ్ములు.. పసిపిల్లల తల్లులతో సహా సీఎం వైయస్.జగన్ బస్సుయాత్రకు సంఘీభావంగా తరలివచ్చిన జన ప్రభంజనం.

# పిఠాపురంలో పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు

జనసేనాని పవన్ కల్యాణ్ ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండడం తెలిసిందే. రాష్ట్రంలో ఇవాళ నామినేషన్ల పర్వానికి తెరలేచిన నేపథ్యంలో, పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 23న పవన్ కల్యాణ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

పిఠాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి పవన్ కల్యాణ్ స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అదే రోజు సాయంత్రం కాకినాడ జిల్లా ఉప్పాడలో జరిగే బహిరంగ సభకు జనసేనాని హాజరవుతారని వివరించింది.

# భారత్ ఐటీసీఎం క్షిపణి పరీక్ష విజయవంతం

భారత్ తన రక్షణ రంగ పాటవానికి మరింత పదును పెడుతోంది. తాజాగా, మరో అస్త్రానికి తుది మెరుగులు దిద్దుతోంది. దేశీయంగా రూపొందించిన క్రూయిజ్ మిస్సైల్ ను నేడు విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణిని ఇండైజినస్ టెక్నాలజీ క్రూయిజ్ మిస్సైల్ (ఐటీసీఎం)గా పిలుస్తారు. ఐటీసీఎమ్ ను డీఆర్డీవోకు చెందిన ఏరోనాటికల్ డెవలప్ మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ (బెంగళూరు) సంస్థ రూపొందించింది.

ఇవాళ ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్టింగ్ రేంజ్ నుంచి క్రూయిజ్ మిస్సైల్ పరీక్ష చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాడార్, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్ (ఈఓటీఎస్), టెలీమెట్రీ వ్యవస్థల సాయంతో ఐటీసీఎమ్ గమనాన్ని, పనితీరును నిశితంగా పరిశీలించారు. ఈ క్షిపణిలోని వ్యవస్థలన్నీ అంచనాలకు అనుగుణంగా సమర్థత కనబర్చినట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ క్రూయిజ్ మిస్సైల్ గమనాన్ని భారత వాయుసేనకు చెందిన సుఖోయ్-30 ఎంకే-1 యుద్ధ విమానం నుంచి కూడా పరిశీలించారు. ఈ ఐటీసీఎం వే పాయింట్ నేవిగేషన్ ను ఉపయోగించుకుని సముద్ర ఉపరితలంపై తక్కువ ఎత్తులో ప్రయాణించి తన సత్తా చాటింది. ఇందులో వినియోగించిన దేశీయ ప్రొపల్షన్ సిస్టమ్ పనితీరు భేషుగ్గా ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రొపల్షన్ సిస్టమ్ ను బెంగళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్ మెంట్ (జీటీఆర్ఈ) తయారుచేసింది. ఐటీసీఎం విజయవంతమైన సందర్భంగా భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించారు.

## ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా..

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారన్న ఆర్కే

తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసుపై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. చంద్రబాబు పేరును చార్జ్ షీట్ లో తెలంగాణ ఏసీబీ 22 సార్లు ప్రస్తావించిందని... అయినప్పటికీ చంద్రబాబు పేరును నిందితుడిగా చేర్చలేదని పిటిషన్ లో ఆళ్ల పేర్కొన్నారు. అయితే, ఈ కేసు విచారణను సెలవుల తర్వాత చేపట్టాలని తెలంగాణ తరపు న్యాయవాది కోరారు. దీంతో, తదుపరి విచారణను ధర్మాసనం జులై 24కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు, రేవంత్ కుమ్మక్కయ్యారని అన్నారు. ఇదే చివరి అవకాశమని, మళ్లీ వాయిదా ఇచ్చే అవకాశం ఉండదని కోర్టు చెప్పిందని తెలిపారు. కేసు ముందుకు సాగకుండా ఏడేళ్ల నుంచి రకరకాల కారణాలతో సాగదీస్తున్నారని విమర్శించారు. ఇదే చివరి వాయిదా అని కోర్టు స్పష్టం చేసిందని... రాబోయే రోజుల్లో ఈ కేసులో చంద్రబాబుకు శిక్ష తప్పదని అన్నారు. అన్ని సాక్ష్యాలు ఉన్నప్పటికీ ఈ కేసు ముందుకు సాగకపోవడానికి వ్యవస్థలను మేనేజ్ చేయడమే కారణమని చెప్పారు.

# నేడు చంద్రబాబు నామినేషన్

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం ఉదయం 10.45 గంటలకు ఆమె వరదరాజస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను ఉంచి పూజలు చేస్తారు. అనంతరం కుప్పం చెరువుకట్ట నుంచి ర్యాలీగా వెళ్లి మధ్యాహ్నం 1.27గంటలకు నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు. కాగా, కుప్పం టీడీపీ శ్రేణులతో చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తన తరఫున భువనేశ్వరి శుక్రవారం నామినేషన్ వేయనున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి తన మాటగా పిలవాలని ఆయన కోరారు.

# విపక్షాలు జేబులో.. లేదా జైల్లో ఉండాలి

- మొదటి పేజి తరువాయి

అది చేతకాక స్కామ్‌లంటూ మాయమాటలు చెబుతున్నారని, ఫోన్ ట్యాపింగ్ పేరుతో రోజుకో లీక్ ఇచ్చి కాలం గడుపుతున్నారని ఆరోపించారు. ఆయన రాహుల్‌గాంధీ కోసం పనిచేస్తున్నారా? మోదీ కోసమా? అని ప్రశ్నించారు. "బీజేపీని ఓడించే శక్తి కాంగ్రెసకు లేదు. అది బీఆర్ఎసతోనే సాధ్యం. కేసీఆర్ కాళేశ్వరం లిఫ్ట్‌లను ప్రారంభిస్తే కిషన్‌రెడ్డి రైల్వే స్టేషన్ లిఫ్ట్ ప్రారంభించారు. తెలంగాణకు ఏం చేశారని అడిగితే.. చెప్పడానికి ఏమీ లేక జైశ్రీరాం అంటున్నారు" అని కేటీఆర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాము గెలవబోయే తొలి సీటు సికింద్రాబాద్ అని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ యూసుఫగూడలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బూత్‌స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేంద్ర మంత్రిగా ఐదేళ్లలో రాష్ట్రానికి రూపాయి కూడా తీసుకురాని కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు భయపడి, వేరేచోట నుంచి పోటీ చేయాలని చూస్తున్నట్లు తెలిసిందన్నారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయని రేవంత్, అంబేడ్కర్ పేరుతో కేసీఆర్ నిర్మించిన సచివాలయంలో సిగ్గులేకుండా కూర్చున్నారని ధ్వజమెత్తారు. లంకె బిందెలు ఉన్నాయనుకున్నానని అన్నారని.. వాటి కోసం తిరిగేది దొంగలు కదా? అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వాళ్లు.. కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని, ప్రచారానికి వస్తే తులం బంగారం ఏదీ అని అడగాలని సూచించారు. దానం నాగేందర్ సీటు పోవడం ఖాయమని, ఉప ఎన్నిక ఖాయమని పేర్కొన్నారు.

## శివాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.....





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18 :**ఆలేరు పట్టణము స్థానిక శివాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.శివాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు,సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.మంగళవాయిద్యాలు,వేద మంత్రోచ్చరణలు,భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారు.శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బొద్దుల శ్రీను-వీణ,చిక్క వెంకటేష్-రమాదేవి దంపతులు.పూజారి టంగుటూరి ఋషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చింతగింది రామానుజం,ఎలగందుల శ్రీను,పులగం భాస్కర్,బొద్దుల శ్రీను,చిటిమిల్ల వెంకటేష్, బొమ్మలింగం, కటకం మురాహరి,కటకం సిద్దిరాజు,వినయ్,మార్గం శీను,బొద్దుల రమేష్, బొద్దుల దామోదర్,పాశి కంటి సంతోష్, మార్గం నరహరి,పిస్కె ఉపేందర్ మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మన ఒంగోలు మనవాసన్న ప్రచారంలో బాలినేని



**సి కే న్యూస్ ఏప్రిల్ 18 :**ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 16వ డివిజన్ లో మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు సభ్యులు శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి మన ఒంగోలు మన వాసన్నా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు అనంతరం వాసన్నా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు ఆ మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి నవరత్నా పథకాలను సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వాసన్నా మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లలో జనరంజిక పాలన అందించారని కొనియాడారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచి ఉందన్నారు ఇంటి వద్దకే అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అని అన్నారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భవిస్తున్నామన్నారు సంక్షేమ పథకాలు అలాగే అందిస్తున్నమన్నారు తెలిపారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పన్నిన నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024 గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్ లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను

## మృతురాలి కుటుంబానికి ఇంజ నరేష్ సాయం





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18 :** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన కాకల్ల చంద్రకళ కుటుంబానికి గురువారం ఇంజ నరేష్ 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు ,చేర్యాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్,ఇంజ స్టీవేన్, కాకల్ల శ్రీకాంత్ , కాకల్ల స్వామి, కళ్ళెం రామస్వామి, ఇంజ మహేష్, చేక్రాల బాబు,పేంట శ్రీను,పిల్లలమార్రి , అంజయ్య,ఇంజ నానీ, జేయంత్,ఇంజ కర్ణాకర్, పవన్, కార్తీక్,అజిత్,సంజయ్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి

## వరప్రసాద్ రావు గెలుపే మా లక్ష్యం అని తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (18-04-2024)**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మంగళవారం గూడూరు నందు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ సాధనకై అండగా నిలిచిన ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు,మాదిగలు కృషి చేయాలని, అదేవిధంగా ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని,తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గెలుపు ప్రతీ ఒక్కరి భాధ్యతగా భావించాలని ఎందుకంటే నియోజకవర్గం ప్రజలకు వారు ఇద్దరు చేసిన మేలు అంతా ఇంతా కాదని అలాంటి గొప్ప మనుసున్న వ్యక్తులను గెలిపించుకుంటేనే నియోజకవర్గం అభివృద్ధిజరుగుతుందని,గూడూరు ప్రాంతమైన మన నియోజకవర్గానికి మేలు జరుగుతుందని,అదేవిధంగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ గెలుపే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తుందని నేటి నుండి ప్రచారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ పై స్పందించని వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాదిగల ఓటు అడిగే హక్కు లేదని,మనల్ని మోసం చేసే వారికన్నా మన ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పక్షాన నిలవాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని,ఎస్సీ వర్గీకరణ పై స్పందించని జగన్ మోహన్ రెడ్డిని మాదిగలు చిత్తు చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎన్డీఏ కూటమికి మద్దతుగా ప్రచార కమిటీ నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమంలో , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పల్లెపాటి మస్తానయ్య మాదిగ,మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మాసారం విజయలక్ష్మి మాదిగ,సీనియర్ నాయకులు గోవింద వాసుమాదిగ గోవింద శ్రీనివాసులు మాదిగ,మండల ఇంచార్జ్ మంద మల్లికార్జున మాదిగ,గూడూరు టౌన్ అధ్యక్షుడు కనుపూరు శివయ్య మాదిగ,గూడూరు మున్వేష్ మాదిగ,గొర్రెపాటి సునీల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అనాధ వృద్ధురాలకి నెలకు సరిపడా

## సరుకులు అందించిన యువ సేవాసమితి



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**యు వ సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు సత్తుపల్లి పట్నంలో ఉన్న అనాధ వృద్ధురాలికి గాయత్రి పెయింట్స్ నిర్వాహకులు శివ గారి సహాయం మేరకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, వారానికి సరిపడా కూరగాయలు, 25కేజీల బియ్యం, పరుపు, పాదరక్షలు చీర సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ చేతుల మీదగా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ మాట్లాడుతూ యువసేవ సమితి అనేది చాలా కార్యక్రమాలు చేస్తూ అనేక మంది పెద్దల ప్రశంసలు పొందుతూ, ఈ యువ సేవా సమితి సభ్యులకు నా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు వెంటనే అనాధ వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో యువ సేవాసమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, కిష్టారం యువ సేవా సమితి అధ్యక్షుడు తీగవరపు కేశవరెడ్డి, కిష్టారం యువసేవ సమితి ప్రధాన కార్యదర్శి ఉబ్బన దుర్గాప్రసాద్ , యువ సేవా సమితి ముఖ్య సభ్యులు పూర్వకంటి శ్యామ్, మల్లెల వెంకీ, పుట్ట అఖిల్, తీగవరపు చరణ్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## 7 కోట్లు టోకరా



**గుంతకల్: ఏప్రిల్ 18 సీకే న్యూస్ గుంటకల్ నియోజకవర్గం రిపోర్టర్ (రాజు)** వివరాల్లోకి వెళ్తే ఈ ఫోటోలో కనిపించే వీరిద్దరి పేర్లు సుకన్య , క్రిస్టఫర్, కృష్ణ ఫర్ రైల్వే జాబ్ చేస్తున్నాడు. సుకన్య చీరలు అమ్ముకుంటూ ఇంటింటికి తిరుగుతూ అందర్నీ మంచిగా చేసుకుంటున్నది చీటీల పేరుతో నూటికి మూడు రూపాయలు వడ్డీకిస్తూ కొంతకాలం అందరికీ నమ్మకంగా ఇచ్చుకుంటూ వచ్చింది. అందరూ ఆమె మంచి మాటలు నమ్మినారు. వీరిని నమ్మిన వారందరూ చీటీలు వేశారు సిటీలో వేసిన వారితో ఏడు కోట్లు జమ చేసుకొని. ఏప్రిల్ 5 2024 గుంతకల్ విడిచి ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రి ఊరి విడిచి వెళ్ళిపోయారు . దయచేసి ఈ ఫోటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు కనబడితే ఈ నెంబర్ కి తెలపండి, 9052163305.

## పోడుభూముల సమస్యలపై క్షేత్ర స్థాయిలోకి ఓరుగంటి".

- పోడు రైతులు- అధికారులపట్ల సమన్వయానికి కృషి
- ఎమ్మెల్యే "పాయం" అదేశాలమేరకు సంఘటనా స్థలానికి చేరిక



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామ అటవీ ప్రాంతంలో కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్న ఆదివాసీ, గిరిజన రైతుల భూములపట్ల ఫారెస్ట్ అధికారులు ఉపాధిహామీ పథకం పేరుతో జామాయిల్ మొక్కలు నాటించేలా పనులు ప్రారంభించడంతో ఆగ్రహానికి గురైన స్థానిక పోడురైతుల పిలుపుమేరకు...స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనమేరకు వివాదాస్పద భూముల వద్దకు వెళ్లి అటు రైతులను-ఇటు అధికారులను సముదాయించి, సమన్వయ పరుస్తూ, ఎమ్మెల్యే పాయంకి విన్నవించి త్వరలోనే పరిష్కారం లభ్యమయ్యేలా కృషి చేపిస్తానని తెలియజేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుణెం కోటయ్య-బొజ్జ కృష్ణ-గొల్లపల్లి నరేష్ కుమార్-ఉకే సత్యం-సోందే రమేష్- తోటా విష్ణు-మురికిపూడి నరసింహారావు-మురికిపూడి పెంటయ్య-స్థానిక పోడు రైతులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...!!

## ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావుకు శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ఆహ్వానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 18,**భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయంలో గత 14 సంవత్సరాలుగా వనదేవతల ఆశీస్సులు, కృపా కటాక్షాలతో భక్తులచే సాంప్రదాయం గా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవము ఆహ్వానమును భద్రాచలం ఎంఎల్ఏ శ్రీ తెల్లం వెంకట్రావుకు ఆలయ ధర్మకర్తలు మరియు జాతర నిర్వాహకులు కుంజా ధర్మారావు, కుంజా సంతోష్ కుమార్, కుర్సం విశ్వశాంతి అందచేశారు.

ఈ గిరిజనుల ఇలవేల్పుల జాతర ది. 22-04-2024 నుండి ది.24-04-2024 మూడు రోజుల వరకు ఘనంగా నిర్వహించ బడుతుందని, కావునా శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దైవ సేవలో భక్తులందరూ మనస్ఫూర్తిగా భాగస్వాములు కాగలరని ఆశిస్తున్నామని జాతర నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, చిట్టిబాబు, పుల్లగిరి నాగేంద్ర, ఎండి నవాబ్, బంబోతుల రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18:**లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం నాడు ప్రారంభమైనది.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే తెలిపారు.ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్లతో, స్వతంత్ర అభ్యర్థిగా బేతి నరేందర్ ఒక సెట్ తో, మర్రి స్వామి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ తో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు వేశారని తెలిపారు.

## క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ ఉమ్మడి కూటమి ఆత్మీయ సమ్మేళనం



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (18-04-2024)**శ్రీ పద్మావతి ప్రార్థన మహిళా మండలి నందు క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశం లో తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ. ఆరణి శ్రీనివాసులు సతీమణి ఆరణి సత్యవతి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేపించాలి అని క్లస్టర్ లోని తెలుగుదేశం , జనసేన,భారతీయ జనతా పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చెయ్యడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఉమ్మడి కూటమి నేతలు ఎక్స్ కౌన్సిలర్ జె.డబ్బ్యూ విజయ కుమార్ ,బీజేపీ నాయకులు వరప్రసాద్ ,ముక్కు సత్యవంతుడు మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యం,లౌకిక వాదం గెలుపు

## చారిత్రాత్మక అవసరం: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు







- రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
- ఈ ఎన్నికల్లో %=ుX% కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు మంచి నాయకులను గెలిపించు కోవాలి.

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18:మేధావులు, విద్యావంతులు,దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని,దేశం విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే,లౌకిక వాదాన్ని గెలిపించేలా కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం జనగాం లోని విజయ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి,ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహాత్మాగాంధీ కలలు కన్న కలలను సాకారం చేసే,ప్రధానినీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు,విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీనీ పరిచయం చేశారన్నారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు.దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, కాపాడు కొనాలన్నా, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే, దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు.కాంగ్రెస్ హాయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం,విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం,పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుల గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని,ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు.భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. %ూ%భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు.మేధావులు,ఉద్యోగులు,జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు.సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టిఐ కార్యకర్తలు కీలకమని, త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో ఆర్టిఐ కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మాజీ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్, పంచాయత్ రాజ్ ఎం ఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అధికారుల్లో అవినీతి తగ్గిగిందని, చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ,పారదర్శకత కు తోడ్పాటు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు,అడ్వకేట్ ఎ.ఉమాపతి,రిటైర్డ్ తహసీల్దార్ బాగిర్తి వెంకటేశ్వర్లు,నీలం స్వామి,రహమాన్, సదా నందరావు ,సమాచార హక్కు వికాస సమితి జిల్లా,మండల అధ్యక్షులు నీలం రవి, నీల గోపాల్,వరంగల్ జిల్లా అధ్యక్షులు సాదుల పూర్ణచందర్,చౌడే మహేందర్, శ్రీరామ్ మల్లేశం,మహమ్మద్ గౌస్,పోతు గంటి సంపత్ కుమార్,చింతకింది వెంకటేశ్వర్లు,బాబు, కుదుదుల యాదగిరి, శ్రీనివాస్,నాగరాజు,శ్రీకాంత్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఒలింపియాడ్ మరియు ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతుల ప్రధానం




తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (18-04-2024)గూడూరు లోని స్థానిక రెండోవ పట్టణంలో గల శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 2023-24వ విద్య సంవత్సరంలో ఈరోజు 18.04.2024వ తేదిన గురువారం ఉదయం 11 గంటలకు విద్యార్థులకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లు మరియు ఒలింపియాడ్ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లను అందచేశారు.అదే విధంగా కో కరిక్యులమ్ యాక్టివిటీస్ లలో తైక్వాండో, స్కేటింగ్, చెస్,క్లాసికల్ డ్యాన్స్ భాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ,రోటరీ క్లబ్ డైరెక్టర్ సనత్ కుమార్ రెడ్డి , లైన్స్ క్లబ్ సభ్యులు సేగు ప్రసాద్ ,%=ూా% సభ్యులు మురళీ నాయుడు చేతుల మీదుగా ప్రైజ్ లను అందచేయడం జరిగింది.ఈ విధంగా ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నవకోటి నాయుడు ,అకాడమీ కో-ఆర్డినేటర్ హరి కృష్ణ, అకాడమిక్ డీన్ సునీల్ రాజ్, ప్రైమరీ ఇన్చార్జి సీహాజు,సింధూ పాల్గోన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి
- ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి
- ప్రారంభం రోజు నామినేషన్లు నిల్
- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్



తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (18-04-2024)జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తుతో సర్వం సిద్ధం చేశామని గూడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ

రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

## రఘు వీర్ రెడ్డి గేలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం

- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తెల్లబాటి శ్రీనివాస్




సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 18: నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి జెలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం అని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్లబాటి శ్రీనివాస్ అన్నారు. నల్గొండ జిల్లా పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి,నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండల యువజన కాంగ్రెస్ ఇంచార్జి తెల్లబాటి శ్రీనివాస్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన విధంగా నల్గొండ పార్లమెంటు స్థానంలో 5 లక్షల మెజారిటీ వస్తుందని ఏవిధంగా తెలియజేశారో ఇందుకు అనుగుణంగా మఠంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ తీసుకురావడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని ఆదేశించారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక దిక్సూచి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నేనని కావున ప్రజలంతా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్ వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెపంగు నాగుల మీరా, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు చిలక లోకేష్ మరియు దగ్గుపాటి మహేష్, హనుమంతుల గూడెం యువజన అధ్యక్షులు సంజీవరెడ్డి,యాతవాకిళ్ళ యువజన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, తుమ్మల తండా యువజన అధ్యక్షులు హుస్సేన్, అవరేణి కుంట తండా యువజన అధ్యక్షులు కొండ నాయక్,చౌటపల్లి యువజన అధ్యక్షులు శ్రీనివాస్, పెదవీడు మాజీ వార్డ్ మెంబర్ రెడపంగు నాగరాజు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం



సికె న్యూస్ చిట్యాల మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఏప్రిల్ 18:కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని ఏపూర్ మాజీ వార్డ్ మెంబర్ వలిగొండ గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఏపూర్ లో గురువారం అయిన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిచి పార్లమెంట్ లో అడుగు పెట్టబోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, మెజార్టీ పెంచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ం

## దుప్పల్లిలో వెల్లువిరుసిన మతసామరస్యం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 18. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుపెల్లి గ్రామంలో.

శ్రీరామ నవమి సందర్భంగా బాబు జమాల్ ఫౌండేషన్ అదినేత దుప్పల్లి జావీద్ గారు దుప్పల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర భక్తులకు చల్లని మజ్జిగ మరియు చల్లని నీళ్ళు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ముస్లీం బాయీ బాయీ మతాలు వేరైన కానీ, కులాలు ఎన్నున్నా కానీ కులమత తేడాలొద్దు ఒద్దు, హామ్ సబుహాయె హిందూస్థానీ ఏ కులమైతే ఏముంధి, ఏ మతమైతే ఏమైంది బిన్నత్వంలో ఏకత్వం, అదే కావాలి మన తత్వం గంగా జమున తెహ్జీబు, మేరా దేశ్ కా షాను నిషాను. అని అన్నారు.

## గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి





- మృతి చెందిన ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి
- ఆర్. వెంకట్ రెడ్డి
- ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కు గురై 6వ తరగతి చదువుచున్న విద్యార్థి సీహెచ్ ప్రశాంత్(12) గత ఆరు రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయని, ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలో ప్రశాంత్ తల్లిదండ్రులను,తాత,నానమ్మ, అమ్మమ్మ, మేనమామలను కలిసి ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారని, ఐతే గమనించాల్సిన విషయం ఏమిటంటే.. భువనగిరి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన తెలంగాణా రాష్ట్రం లో మొదటిదీ కాదు చివరిదీ కాదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో సుమారు 982 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గురుకుల పాఠశాలల్లో దాదాపు 5,58,923 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు.కొన్ని గురుకులాల దుస్థితి, విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయమైన స్థితిలో ఉన్నాయని,అట్టహాసంగా గురుకులాలు ఏర్పాటు చేయడం,ఉన్న వాటిని జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం చేసారు కానీ ఉపాధ్యాయులను నియమించే ప్రక్రియను, మౌలిక వసతుల కల్పన ను గాలికి వదిలి వేసారని ఆయన ఆరోపించారు.అత్యధిక శాతం గురుకులాలు ప్రైవేటు భవనాలలో కొన్ని జిల్లాల్లో రెండు మూడు గురుకులాలు ఒకే భవనంలో నిర్వహిస్తున్నారని , వసతుల విషయంలో కానీ భోజన విషయంలో కానీ నిర్ణయించిన ప్రమాణాలు పాటించకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది విద్యార్థులు అస్వస్థకు గురైన వారు కొందరైతే, కొంత మంది ప్రాణాలు విడిచిన వారు ఉన్నారని ఆయన అన్నారు .విద్యార్థుల భోజన నాణ్యతా మీద కానీ, నాణ్యమైన విద్య అందించడంలో కానీ, తల్లిదండ్రులు బయటి వారికి ఎవ్వరికీ కూడా ఫిర్యాదు చేయవద్దని చేసిన వారికి టిసి లు ఇచ్చి పంపి వేస్తామని గురుకుల పాఠశాలల సిబ్బంది చే బెదరింపులు, అంతే కాకుండా ఈ విషయాలు అడిగిన పిల్లలను శారీకంగా హింసకు గురి చేసిన సంఘటనలు కూడా నిత్యం జరుగుతున్నాయని ఆయన అన్నారు.గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనను గాలికి వదిలి వేసారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 76% గురుకులాలు అర కొర వసతులతో అద్దె భవనాలలో నడుస్తున్నాయని ( బి. సి 119 కి 103, మైనారిటీ 204 కు 190 ,%ాజ%: 238 కు 136 అద్దె భవనాలలో).కే జీ బి వి లల్లో ఉన్న 1,00,536 ఆడ పిల్లలు మౌలిక సదుపాయాలు లేక చాల ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన తెలిపారు.రోజుకు మూడు పూటలు భోజనానికి కలిపి మొత్తం 30 రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం

నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు బడ్జెట్ ను పెంచాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు వేయాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో అనుసరించాల్సిన ప్రమాణాలపై నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించాలని, అవి ఖచ్చితంగా అమలు అయ్యేలా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని,ప్రత్యేక కమిషన్ ను వేసి గురుకుల పాఠశాలల తీరును పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు.ఆయన వెంట బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్,సామాజిక ఉద్యమ నాయకురాలు బుద్ధుల సునీత లు ఉన్నారు.



# నేడు బీజేపీ అభ్యర్థి తాండ్ర నామినేషన్

● తల్లాడ మండలం నుండి భారీగా హాజరు కావాలని పిలుపునిచ్చిన బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీ తాండ్ర వినోద రావు నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఖమ్మం లో కలెక్టరేట్ కార్యాలయము నందు నామినేషన్ వేయుచున్నారు ఈ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా తల్లాడ లో గురువారం తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన సన్నహక సమావేశం తల్లాడలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం మన అభ్యర్థి అయిన తాండ్ర వినోద రావు ఖమ్మంలో నామినేషన్ వేయుచున్నారు ఈ నామినేషన్ కార్యక్రమానికి జాతీయ నాయకులు దేశ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మరియు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు కోవా లక్ష్మణ్ మరియు రాష్ట్ర జాతీయ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా మన తల్లాడ మండలం నుంచి అత్యధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రధాని నరేంద్ర మోడీ అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ వీరంరాజు జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు పరసారాంబాబు రఘునాథరెడ్డి చంద్రమోహన్ రెడ్డి యువమోర్చా నాయకులు రవితేజ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వశాంతి విద్యార్థులకు... ఒలంపియాడ్ అకాడమీ సర్టిఫికెట్లు.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** హైదరాబాద్కు చెందిన ఎయిమ్స్ ఒలంపియాడ్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో 3 నుంచి 8వ , తరగతి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ఐఐటీ తరగతులు నిర్వహించారు.దఇందుకు సంబంధించిన పరీక్షలు, పేపర్ వాల్యుయేషన్ కూడా దశలు వారిగా ఒలంపియాడ్ అకాడమీ వారే నిర్వహించారు. ఆయా తరగతులకు సంబంధించి ఐ ఐ టి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఎయిమ్స్ ఒలంపియాడ్ అకాడమీ గురువారం ప్రశంస పత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు , సత్యనారాయణ, బుగ్గపాడు కనకదుర్గ ఆలయ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వశాంతి పూర్వ విద్యార్థులు. ప్రస్తుతం దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఖరగ్పూర్ ఐఐటీలో విద్యనభ్యసిస్తున్న భార్గవి, బాసర ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న సాదియా లను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## ధర్మాజీగూడెం గ్రామంనుండి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 18:**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఐతరాజు లింగస్వామి, ఐతరాజు లక్ష్మయ్య, ఎంగలి భీమిరెడ్డి, బత్తుల లక్ష్మీనరసింహ, బట్టు ముత్యాలు తదితరులు ఉన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీగా భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కొంతం పద్మమ్మ, వల్లబోతు లక్ష్మయ్య, వల్లబోతు బుచ్చయ్య, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, మాజీ వార్డ్ మెంబర్ వల్లబోతు భాస్కర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, వల్లబోతు నరేష్, ఐతరాజు శ్రీకాంత్ బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్ మునగల సతీష్ కుమార్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో నిర్మిస్తున్నటువంటి శ్రీ పోచమ్మ గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షిస్తున్నటువంటి కమిటీ సభ్యులు అధ్యక్షులు సాంబయ్య గౌడ్ మరియు డివిజన్ కార్పొరేటర్ మునిగిల సతీష్ కుమార్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ మాట్లాడుతూ పోచమ్మ గుడి నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా సహాయపడి గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతూ అమ్మవారి ఆశీస్సులు పొందే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సాంబయ్య , సెక్రెటరీ ప్రతాప్ చారీ , ట్రెజరర్ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సుశీల ,సత్యనారాయణ రాధాకృష్ణ, సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## మరో వారం రోజుల్లో...... అన్నారుగూడెంలో అంకమ్మ జాతర.......

● ముందస్తుగా ఏర్పాట్లను సమీక్షిస్తున్న చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు.....



**తల్లాడ ఏప్రిల్ 19, లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ప్రతి సంవత్సరం అంకమ్మ,మహాలక్ష్మమ్మ,మద్దిరావమ్మ ల జాతర వైభవంగా జరిగే విషయం అందరికీ తెలిసిందే....

అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా ప్రస్తుత తల్లాడ మండల ఎంపీపీ అంకమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ఈనెల 24, 25,26,27,28 బుధ,గురు,శుక్ర,శని,ఆది వారం 5 రోజులపాటు జరుగును ఈ ఐదు రోజులు అమ్మవార్లకు వివిధ రూపాలలో పూజా కార్యక్రమాలు నిర్వహణ జరుగును అదేవిధంగా 26 27 తారీకుల్లో అన్నదానాలు 28వ తారీకు మహా అన్నదాన కార్యక్రమం జరుగును..

ఈ జాతర మహోత్సవానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారు జాతర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో ఎటువంటి అవాంతరనీయమైన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని అదేవిధంగా జాతర ముగింపు రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులను ఆయన ఆదేశించారు జాతర ఏర్పాట్లను ముందస్తుగా ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దుగ్గినేని సత్యనారాయణ,దొబ్బల శ్రీనివాసరావు,దొడ్డ సాందీపులు,దిరిశాల వెంకటయ్య,శ్రీనివాసరావు, పేరసాని నరసింహారావు, రాయల నరసింహారావు, అంకమ్మ జాతర కమిటీ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు....

## నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

● విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
● రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి



**18 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి**

రాబోయే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని దామచర్ల సత్యలతమ్మ అన్నారు రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు మండలం - దేవరంపాడు, హరిజనవాడ గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూలి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేస్తున్న లిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు గారి సతీమణి శ్రీమతి దామచర్ల నాగ సత్యలతమ్మ, మరియు కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి మరియు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులుపాల్గొన్నారు

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ రధసారధులు

డివిజన్ కార్యకర్తల సమావేశంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ గౌడ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఎల్బీ నగర్ నియోజకవర్గం లింగోజీ గూడ, చంపాపేట డివిజన్ల కార్యకర్తల సమావేశం నియోజకవర్గ ఇంఛార్జ్,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజ శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి మధు యాష్కీ గౌడ్, హరి వర్ధన్ రెడ్డి గార్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే రధసారధులని,వారే కాంగ్రెస్ పార్టీని, నాయకులను తమ భుజాలపై ఏళ్ళ నుంచీ మోస్తున్నారని, వారి కష్టం వృధా కాలేదని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వారిని కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యతను మేం తీసుకుంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆదరణ లభించిన విధంగానే శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని కూడా ఆశీర్వదించాలని, మోసపూరిత బి ఆర్ ఎస్, మతతత్వ బిజెపి పార్టీలకు చెంప చెళ్లుమనిపించేలా తీర్పు రావాలని భారీ మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ ఎస్ వి కృష్ణ ప్రసాద్, అల్లం భాస్కర్, మాజీ జిహెచ్ఎంసి కో ఆప్షన్ మెంబర్ శాలిని,అల్లం భాస్కర్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

● చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారు గ్రామంలో పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు . మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు . చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామానికి చెందిన కేతపాగ గౌరమ్మ రవికుమార్ దంపతుల ఆహ్వానం మేరకు గురువారం పెద్ద మార్ గ్రామంలో వారి ఇంటి దగ్గర జరిగిన వారి కుమారుడు ఉజ్వల్ తేజ్ కూతురు ఆరాధ్య ల పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని వారి కుమారుడు కూతురు లను నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు జంగ బీచుపల్లి యాదవ్ పసు పుల రంజిత్ కుమార్ వడ్డే మాన్ బిచ్చన్న మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద నరసింహ రమేష్ నల వాల రాంబాబు కేశవ్ తగరం శర మంద తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డ



**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావతాతిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈరోజు పాపకోల్లు గ్రామ వాస్తవ్యులు తాళ్లూరి వీరయ్య కుమారుడు తాళ్లూరి శ్రీనివాసరావు వెడ్స్ శ్రావణి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన సొసైటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ లేళ్ళ వెంకట రెడ్డి

ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, దుద్దుకూరి నరసింహారావు,టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు అరిగేల నరసింహారావు, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి గగులోత్ శ్రీనివాసరావు, మండల నాయకులు ఎండపల్లి చిట్టిబాబు,బానోత్ సక్రు నాయక్, పూరేటి తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందాలంటే జగనే సీఎం కావాలి



**యర్రగొండపాలెం సి కే న్యూస్ :**యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం జమ్మిదోర్నాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ అన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రజలందరికీ నేరుగా పథకాల లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ప్రతి గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి ఒక ఓటు,తనకు ఒక ఓటు వెయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా నామినేషన్స్ సాగేందుకు పకడ్బందీగా బందోబస్తు



**యర్రగొండపాలెం సి కే న్యూస్ :**ప్రకాశం జిల్లా ఎస్పీ సుమిత్ గరుడ్ ఆదేశాల మేరకు ఆర్ ఓ ఆఫీసులో నామినేషన్ల ప్రక్రియ కు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసాం అని ఎర్రగొండపాలెం సిఐ రాములు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఉద్రిక్తత సంఘటనలు, గొడవలు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యర్రగొండపాలెం లో నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఎస్సై సుదర్శన్,పెద్దారవీడు ఎస్సై సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమలగూడూరు టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డినీ పరామర్శించి..ననందవరం మండల టీడీపీ నాయకులు



**ఎమ్మిగనూరు సి కే న్యూస్ :**ఎమ్మిగనూరు నియోజక వర్గం,నందవరం మండల పరిధిలోని సోమలగూడూరు గ్రామ టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి గతకొన్నిరోజులుగా అనారోగ్య%శీ%తో బాధపడచున్నారన్న విషయం తెలుసుకున్న నందవరం మండల టీడీపీ నాయకులు దేశాయ్ నెట్వర్క్ అదినేత నందవరం మండల తెలుగుదేశం పార్టి నాయకులు గురురాజ్ దేశాయ్ , అదేగ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెంకటరామి రెడ్డి , నందవరం మండల కన్వినర్ చిన్న రాముుడు, క్లస్టర్ ఇంచార్జి మాచాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఖాసీంవలి ఎమ్మిగనూరుపట్టణం లో శ్రీనివాసరెడ్డి బంధువుల ఇంటికి వెళ్ళి సోమల గూడూరు గ్రామ టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి అరోగ్య పరిస్తితి గురించి తెలుసుకుని, పరామర్శించా రు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేశాయ్ యూత్ సభ్యులు కార్యకర్తలు పాల్గోన్నారు .

## జూలూరుపాడు మండలం సాయిరాం తండాల్లో బైక్ యాక్సిడెంట్ ధారావత్ రాముడు మృతి

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంలో బాధావధాతి రామ్ నాయక్**



భద్రాద్రిరాష్ట్ర కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సాయిరాం తండ గ్రామపంచాయతీ సాయిరాం తండా సమీపంలో రెండు బైకులు యాక్సిడెంట్ లో ధరావత్ రాముడు సన్నాఫ్ ధరావత్ అమర్ సింగ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినాడు దారావతు రాముడుది భగవాన్ నాయక్ తండ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి...





- **ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలి**
- **ఎన్నికల వ్యయ పరిశీలకులు కుమార్ రాకేష్ రంజన్ (%X=ూ%), సాయన్ దేబర్మ (%X=ూ)**

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18:**అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని,ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలను తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులు కుమార్ రాకేష్ రంజన్ (%×=ూ%), సాయన్ దేబర్మ (%×=ూ%) తెలిపారు.ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి రాకేష్ కుమార్ రంజన్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహారిస్తారు.నకిరేకల్, ఆలేరు,జనగాం,తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి సాయన్ దేబర్మ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహారిస్తారు.గురువారం నాడు వారు కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో వ్యయ పరిశీలనకు సంబంధించిన అన్ని విభాగాల టీములతో సమావేశమైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని, అనుమానిత బ్యాంక్ లావాదేవీలు, లక్ష దాటిన ట్రాన్సాక్షన్స్ పట్ల పరిశీలించాలని, క్యాష్ డిపాజిట్ విత్ డ్రావెల్స్ పై బ్యాంకులు ప్రత్యేక పరిశీలన చేయాలని తెలిపారు. సి-విజిల్ యాప్ పట్ల ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే వివరిస్తూ....ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా %ూూ, ఎు%, అకౌంటింగ్ టీముల సమనవ్యయంతో ఎన్నికల వ్యయ పరిశీలన జరుగుతుందని, అభ్యర్థులు, పార్టీ ఖాతాలలో జమచేయడం జరుగుతుందని తెలిపారు. టీములకు వివిధ స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు మొత్తం 123 కేసులు నమోదు చేసి 104 కేసులు రిలీజ్ రిలీజ్ చేయడం జరిగిందని, 19 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రెండు కోట్ల 16 లక్షల 87 వేల 853 రూపాయలు సీజర్ చేయడం జరిగిందని, గ్రీవెన్స్ కమిటీ నిబంధనల ప్రకారం పరిశీలించి ఒక కోటి 83 లక్షల 61 వేల 527 రూపాయలు తిరిగి రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తము 5 కోట్ల 12 లక్షల 15 వేల 682 రూపాయల విలువ గల ఆభరణాలు, బహుమతులు, లిక్కర్, డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.యదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, జనగాం డీసీపీ సీతారామ్ నామినేషన్ల నిర్వహణ,డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద, పోలింగ్,పోలింగ్ తరువాత ఈవీఎం గోదాములు, కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు చర్యలను వివరించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.బెన్ షా లోమ్, కే. గంగాధర్, జనగాం ఏసీపీ కార్తీక్, ఆర్.డీ.ఓ.అమరేందర్, ఎక్స్పెండిచర్ జిల్లా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి,పోలీస్ అధికారులు,%జ+ూ% అధికారులు,అకౌంటింగ్ టీములు,%ఎు, ూూ% టీములు,అసిస్టెంట్ ఎక్సపెండీచర్ అబ్సర్వర్లు,లీడ్ బ్యాంకు అధికారులు,వివిధ బ్యాంకుల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆద్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 18:**కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ నారం రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణ కేంద్రంలోని భరత్ నగర్ లో ఆలేరు నియోజక వర్గం కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆద్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ముద్ధం లక్షి మాట్లాడుతూ ప్రజలను భక్తి మార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తున్న అంజయ్య స్వామి సిద్దిపేట లో నిర్వహించిన ఒక భక్తి కార్యక్రమంలో పాల్గొన్న అంజయ్య స్వామికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు జైన వసంత, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంద వనజ ,సిద్ధి హారిక, 37 వ వార్డు అధ్యక్షురాలు పల్లెర్ల రేణుక, 37 వ వార్డు ఉపాధ్యక్షురాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ బండి మమత, రజిని ,జిల్లా కార్యదర్శి అండాలు ,13వ వార్డు



అధ్యక్షురాలు నాయకులు జైన శ్రీనివాస్, పల్లెర్ల సంతోష్, ఆడెపు ప్రభాకర్, సిద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీలను దోచుకుతింటున్న సీఎం జగన్ రెడ్డి: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పల్నాడు జిల్లా సి కే న్యూస్ ::**సంగం గోపాళంవారిపాలెం, చెంఘీజ్‌ఖాన్‌పేట, కోటలో ప్రత్తిపాటి ప్రచారం

ఒకవైపు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, మరొక వైపు ఖాతాల్లో చిల్లిగవ్వలేక వేలాది పంచాయతీలు అల్లాడిపోతున్నా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల దోపిడీ ఆపడం లేదని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు.

జలగ రక్తం పీల్చినట్లు స్థానిక సంస్థలకు చెందిన రూ.13వేల కోట్లకు పైగా నిధులు కాజేసిన జగన్ వాటి ఊపిరి ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో నేటికీ 70శాతం మంది జనాభా గ్రామీణప్రాంతాల్లోనే ఉన్నారన్న ఇంగితజ్ఞానం మరిచి సర్పంచ్‌లను రోడ్డుపాలు చేసిన దరిద్రగొట్టు విధానాల్ని తక్షణం సరిదిద్దుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యడ్లపాడు మండలం సంగంగోపాళంవారిపాలెం, చెంఘీజ్‌ఖాన్‌పేట, కోటలో ఎన్నికల శంఖారావం, సూపర్ సిక్స్ పథకాలపై ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్-6 కరపత్రాలు పంపిణీ చేసి ఓటు అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్రంలో పంచాయతీలు, స్థానిక సంస్థల దయనీయ పరిస్థితులపై జగన్ రెడ్డి ప్రభుత్వ తీరును తూర్పారా బట్టారు. తన రాజకీయ స్వార్థం తప్ప గ్రామస్వరాజ్యం ఊసుపట్టని సైకో అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలోని 12, 918 పంచాయతీలన్నీ పెను సంక్షోభంలో చిక్కుకున్నాయని వాపోయారు. జగన్ దెబ్బతో కరవుకాలంలోదాహంతో అల్లాడుతున్న పల్లెలకు అత్యవసరంగా మంచినీళ్లు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేక స్థానికసంస్థల అవస్థలు పడుతున్నాయని వాపోయారు ప్రత్తిపాటి. వీధిదీపాలు, బ్లీచింగ్, పారిశుద్ధ్యనిర్వహణకు పంచాయతీలకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా వైకాప్రభుత్వం దారి మళ్లించిన 14, 15 వ ఆర్థికసంఘం నిధులు రూ. 13 వేల కోట్లను తిరిగి స్థానిక సంస్థలకు జమ చేయాలని డిమాండ్ చేశారు ప్రత్తిపాటి. ఎంతసేపు దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరేం పట్ట ని జగన్ ప్రభుత్వంలో జల్ జీవన్ మిషన్ వంటి మంచి కేంద్ర పథకాలను కూడా ఉపయోగించు కోలేదని వాపోయారు. కేంద్రప్రభుత్వం ఆ పథకానికి కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఉపయోగించుకోని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ఏకైక ప్రభుత్వం పనికిమాలిన జగన్ రెడ్డి ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఫలితంగానే తెలుగుదేశం పార్టీ హయాంలో జల్ జీవన్ మిషన్‌లో రాష్ట్రాన్ని తొలి 5 స్థానాల్లో నిలబెడితే జగన్ 26వ స్థానానికి పడేశారని మండిపడ్డారు. అలానే సీసీ రోడ్లు, లింకుదారులకు బీటీరోడ్లు, గ్రావెల్ రోడ్లు, పంచాయతీ భవనాల నిర్మాణం, ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు, మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నింటిలో తాము ఏపీని నంబర్‌లో నిలబడితే జగన్ అట్టడుగుస్థానాలకు దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. అలాంటి స్వర్ణయుగం నుంచి సొంత ఖర్చులతో చేసిన పనులకు బిల్లులు కూడా రాక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచ్‌ల కుటుంబాల్ని ఆదుకోవాలని, అయిదేళ్లుగా గ్రామ పెద్దల ఉసురుపోసుకున్న పాపానికి వారికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ముఖ్యమంత్రి జగన్‌కు సూచించారు ప్రత్తిపాటి పుల్లారావు. గులకరాయి వంటి సెంటిమెంట్ డ్రామాలు కట్టిపెట్టి ముందు పంచాయతీల నిధులు పంచాయతీలకు ఇచ్చి, సర్పంచ్‌లపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకుని వారికి క్షమాపణలు చెప్పిన తర్వాతే పల్లెల్లో ఓటడగడానికి రావాలన్నారు.

# బుట్ట బొమ్మ చీరందం



## మాళవిక మోహనన్ తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో స్టన్ చేసింది



నుదుటిన పాపిడి బొట్టు.. మెడలో పచ్చల హారం.. జడలో మల్లెల చెండు.. సన్నజాజి నడుముకు అందమైన వడ్డానం.. పసుపు రంగు కోకా రవికెలో.. ఈ అందమైన అమ్మాయి వేషధారణ చూస్తుంటే మతి చెడకుండా ఉంటుందా? చూడగానే బుట్టబొమ్మ అని పొగిడేయకుండా ఉండగలరా?

పసుపు రంగు చీరలో పూజా హెగ్డే అందం యువతరం గుండెల్లో గుబులు పెంచుతోంది. ఇక కొన్ని ఫోటోల్లో బ్యాక్ లెస్ ఫోజులతో మరింతగా అగ్గి రాజేసింది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది.

పూజా హెగ్డే ఇటీవల రకరకాల కారణాలతో వార్తల్లో నిలిచింది. ఇటీవల తెలుగు సినిమాలకు సంతకాలు చేయడం లేదని ప్రచారమైంది. కానీ దానిని పూజా ఖండించింది. సంవత్సరాలుగా తన గురించి చాలా రాసారని తెలిపింది. నేను ప్రైవేట్ జెట్ కొన్నానని కూడా ఎవరో రాశారు! మా అమ్మ అది చదివి అది నిజమేనా అని అడిగారు! అంటూ తేలికగా నవ్వేసింది. నేను సినిమాల గురించి ఉత్సాహంగా ఉంటేనే ఎంపిక చేసుకుంటాను.. ఎందుకంటే నన్ను సెట్స్‌కి బలవంతంగా లాగడం ఇష్టం లేదు. ఒక కళాకారిణిగా, నేను విభిన్నమైన పనులు చేయడానికి ఇష్టపడతాను. ప్రేక్షకులను, అభిమానులను ఎగ్జయిట్ చేసేలా ఏదైనా చేయాలనుకున్నాను. నేను కొన్ని కథనాలను విన్నాను కానీ అవి నాకు నచ్చలేదు. ఎందుకంటే నా పాత్ర కథనంలో ముఖ్యమైనది కాదు లేదా కథ నా గురించి కాదు..కాబట్టి నేను వేచి ఉండి సరైన చిత్రాన్ని ఎంచుకుంటాను. అని తెలిపింది.



## నుష్రత్ యొక్క దోషరహిత తెల్లని దుస్తులు చక్కదనాన్ని ప్రేరేపిస్తాయి

## ఉప్పెన కాంబో కోసం ట్రై చేస్తున్నారా..?



ఫస్ట్ మూవీ అయినా హీరో హీరోయిన్ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా వర్క్ అవుట్ అయ్యింది అంటే ఆ జోడీ మీద విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. ఇలా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ పెయిర్ గా పాపులారిటీ తెచ్చుకున్నారు మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ కృతి శెట్టి. ఉప్పెన సినిమాతో ఈ జోడీకి బ్లాక్ బస్టర్ అందుకుంది. తెరంగేట్రం చేసిన ఫస్ట్ మూవీతోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరిన ఈ జంట సూపర్ అనిపించుకుంది. ఉప్పెన హిట్ తో హీరోగా వైష్ణవ్ తేజ్ వరుస సినిమాలు చేస్తున్నాడు. మెగా మేనల్లుడు మొదటి సినిమాతో సూపర్ హిట్ కొట్టినా ఆ తర్వాత మాత్రం ఆ రేంజ్ హిట్ అందుకోవడంలో వెనకపడ్డాడు.

ఇక కృతి శెట్టి కూడా ఉప్పెన హిట్ తో అరడజనికి పైగా ఛాన్సులు అందుకుంది. అయితే వాటిల్లో ఉప్పెన తర్వాత రెండు సినిమాలు మాత్రమే హిట్ అందుకోగా మిగతా వన్నీ ఫ్లాప్ అవడంతో డీలా పడింది. ప్రస్తుతం అమ్మడు శర్వానంద్ మనమే సినిమాలో నటిస్తుంది. సినిమాలో అమ్మడు బేబీకి తల్లి పాత్రలో కనిపిస్తుంది.

ఉప్పెన లాంటి హిట్ తో కెరీర్ మొదలు పెట్టినా ఆ తర్వాత ఆ ఫాం కొనసాగించలేకపోయారు. అయితే మళ్లీ ఈ ఇద్దరు కలిసి సినిమా చేస్తే తిరిగి లక్ కలిసి వస్తుందని చెప్పుకుంటున్నారు ఆడియన్స్. ఒక సినిమా హిట్ అయితే ఆ కాంబోని రిపీట్ చేస్తూ సినిమాలు చేస్తుంటారు. అదే దారిలో వైష్ణవ్ తేజ్, కృతి శెట్టిల కాంబో రిపీట్ చేస్తే చూడాలని కోరుతున్నారు ఆడియన్స్. ఎలాగు ఇద్దరు కెరీర్ స్ట్రగులింగ్ లో ఉన్నారు కాబట్టి తప్పకుండా వీరి కలయికలో సినిమా వస్తే ఉప్పెన బజ్ మళ్లీ ఏర్పడుతుంది. ఇద్దరు కలిసి ఏదైనా మంచి లవ్ స్టోరీ చేస్తే మాత్రం తప్పకుండా సూపర్ రెస్పాన్స్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఉప్పెన హీరో హీరోయిన్ ఈ ఇద్దరు మళ్లీ సినిమా చేయాలని ఆడియన్స్ కోరుతున్నారు. మరి వారిద్దరు కూడా ఇదే అవకాశం కోసం ఎదురుచూస్తున్నారో లేదో తెలియాల్సి ఉంది. కృతి శెట్టి పరిస్థితి ఏమో కానీ వైష్ణవ్ తేజ్ లాస్ట్ మూవీ ఆదికేశవ డిజాస్టర్ గా నిలిచింది. అందుకే ఈసారి చేసే సినిమా తప్పనిసరిగా హిట్ కొట్టాల్సిందే అని కసి మీద ఉన్నాడు మెగా హీరో. అందుకే వైష్ణవ్ తేజ్ నెక్స్ట్ సినిమా గురించి ఎలాంటి క్లూస్ బయటకు రాలేదు.